# హైదరాబాద్‌లో డైరెక్ట్ సెల్లింగ్ కాన్‌క్లేవ్




**హైదరాబాద్, వెలుగు:** అసోసియేషన్ డైరెక్ట్ ఆఫ్ సెల్లింగ్ ఎంటిటీస్ ఆఫ్ ఇండియా (ఏడీఎస్ ఈఐ), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీస్ (ఎఫ్ఐడీఎస్ఐ) సహకారంతో హైదరాబాద్‌లో తెలంగాణ డైరెక్ట్ సెల్లింగ్ కాన్‌క్లేవ్ నిర్వహించింది. కార్యక్రమానికి చీఫ్ గెస్టుగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీశాఖ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వచ్చారు. నైతిక శిక్షణను ప్రోత్సహించడం, పారదర్శకతను పెంపొందించడం, భద్రతను పెంచడం ద్వారా సెల్లింగ్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంపై ఈ సందర్భంగా చర్చలు జరిగాయి. డైరెక్ట్ సెల్లింగ్ పరిశ్రమ ఉద్యోగాలను సృష్టిస్తుందని, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే సామర్థ్యం ఉందని జయేశ్ అన్నారు. అన్ని డైరెక్ట్ సెల్లింగ్ సంస్థలకు ప్రభుత్వం మద్దతు ఇస్తుందని అన్నారు. ఉత్పత్తి లేదా సేవను నేరుగా మధ్యవర్తులు లేకుండా కస్టమర్లకు అందించడాన్ని డైరెక్ట్ సెల్లింగ్ అంటారు.

**V6 Telugu, Hyderabad, 14th Sept 2024-**